रजिस्ट्री सं डी–२२९
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి-221

Price: Rs. 5.00 Paise.
మూల్యము: రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ
भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | २८ सितंबर, १९९२ | ६ अश्विन, १९१४ शक | खंड ७ |
| No. 1 | New Delhi | Monday | 28th September, 1992 | 6th Aswin, 1914 Saka | Vol. 7 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 28వ సెప్టెంబరు, 1992 | 6 ఆశ్వయుజ, 1914 శక | సంపుటము 7 |

MINISTRY OF LAW AND JUSTICE

(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 16th December, 1991/21st Agrahayan, 1913 Saka

The translations in Telugu of the following, namely:-

(1) The Official Secrets Act, 1923 (Act 19 of 1923)
(2) The Special Marriage Act, 1954 (Act 43 of 1954)
(3) The Essential Commodities Act, 1955 (Act 10 of 1955)
(4) The Essential Commodities (Special Provisions) Act, 1981 (Act 18 of 1981); and
(5) The Prevention of Corruption Act, 1988 (Act 49 of 1988) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## [శాసన నిర్మాణ విభాగము]

న్యూఢిల్లీ, 16 డిసెంబరు, 1991/21 అగ్రహాయన 1913 శక.

ఈ క్రింది చట్టములు అనగా:-

(1) ది అఫిషియల్ సీక్రెట్స్ యాక్టు, 1923 (1923 లోని 19వ చట్టము).

(2) ది స్పెషల్ మ్యారేజ్ యాక్టు, 1954 (1954 లోని 43వ చట్టము).

(3) ది ఎస్సెన్షియల్ కమాడిటీస్ యాక్టు, 1955 (1955 లోని 10వ చట్టము).

(4) ది ఎస్సెన్షియల్ కమాడిటీస్ (స్పెషల్ ప్రావిజన్స్) యాక్టు, 1981 (1981 లోని 18వ చట్టము); మరియు

(5) ది ప్రివెన్షన్ అఫ్ కరప్షన్ యాక్టు, 1988 (1988 లోని 49వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ఆవశ్యక వస్తువుల (ప్రత్యేక* నిబంధనల) చట్టము, 1981

(1981 లోని 18వ చట్టము)

(26 సెప్టెంబరు, 1981)

ఆవశ్యక వస్తువులను అక్రమముగా నిల్వచేయు, వాటి నల్లబజారు వ్యాపారము చేయు, మరియు వాటిలో అక్రమ లాభార్జనలు గడించు వ్యక్తులపట్లను, ధరల అక్రమ పెరుగుదల విషయములోను మరింత కట్టుదిట్టముగా వ్యవహరించుటకొరకును, అందుకు సంబంధించిన లేక దానికి అనుషంగికమైన విషయముల కొరకును తాత్కాలికముగా ఆవశ్యక వస్తువుల చట్టము, 1955కు సవరణలు చేయుట ద్వారా కొన్ని ప్రత్యేక నిబంధనలు చేయుటకైన చట్టము.

ఆవశ్యక వస్తువులను చౌక ధరలకు లభ్యమగునట్లు చేయుటకై అట్టి వస్తువుల అక్రమ నిల్వలను, నల్లబజారు వ్యాపారమును, వాటిలో అక్రమ లాభార్జనలను అరికట్టుట ఆవశ్యకమైనందునను,

అట్టి సంఘ విద్రోహ కార్యకలాపములు సాగించు వ్యక్తులపట్లను ధరల అక్రమ పెరుగుదల విషయములోను మరింత కట్టుదిట్టముగా వ్యవహరించుటకు, ఆవశ్యక వస్తువుల చట్టము, 1955కు సవరణలుచేయుట ద్వారా పది సంవత్సరముల కాలావధి కొరకు కొన్ని ప్రత్యేక నిబంధనలు చేయుట, ఆవశ్యకమైనందునను, 1955లో 10.

భారత గణరాజ్యముయొక్క ముప్పది రెండవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయనైనది:

1. (1) ఈ చట్టమును ఆవశ్యక వస్తువుల (ప్రత్యేక *నిబంధనల) చట్టము, 1981 అని పేర్కొనవచ్చును. (సంగ్రహ నామము, ప్రారంభము మరియు అవధి.)

(2) ఇది కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోకి వచ్చును మరియు వేరువేరు రాజ్యములకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును.

(3) ఇది, ఈ చట్టము ప్రారంభమైన తేదీనుండి పది సంవత్సరములు గడచిన పిమ్మట ప్రభావరహితమగును– ఈ చట్టపు అమలు అట్లు ఆగిపోవుటకు పూర్వము చేసిన లేక చేయకుండ ఉండిన వాటి విషయములో ప్రభావరహితము కాదు మరియు ఈ చట్టపు అమలు అట్లు ఆగిపోయిన మీదట ఇది ఒక కేంద్ర చట్టము ద్వారా రద్దు చేసియుండిన ఎట్లో అట్లే సాధారణ ఖండముల చట్టము, 1897 యొక్క 6వ పరిచ్ఛేదము దీనికి వర్తించును. 1897లో 10.

(4) ఈ చట్ట ప్రారంభమును గూర్చియు, ఈ చట్టము అమలులో కొనసాగుటను గూర్చియు ఈ చట్టములోగల నిర్దేశములను, ప్రతియొక రాజ్యమునకు సంబంధించి, ఆ రాజ్యములో ఈ చట్టము అమలులోనికి వచ్చుటను, మరియు ఆ రాజ్యములో ఈ చట్టపు అమలుకొనసాగుటను గూర్చిన నిర్దేశములుగా అన్వయించవలెను.

2. ఈ చట్టపు అమలు కొనసాగుచుండగా, (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టముగా నిర్దేశించిన) ఆవశ్యక వస్తువుల చట్టము, 1955, 3 నుండి 11 వరకు గల పరిచ్ఛేదములలో నిర్దిష్టపరచిన సవరణలకు లోబడి ప్రభావము కలిగియుండును: (1955లోని 10వ చట్టము తాత్కాలిక కాలావధిపాటు కొన్ని ప్రత్యేక నిబంధనలకు లోబడి ప్రభావము కలిగియుండుట.)

అయితే, 7 నుండి 11 వరకు గల పరిచ్ఛేదములలో నిర్దిష్టపరచబడిన సవరణలు, ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము, ప్రధాన చట్టము క్రింద

---

*విషయముల.

జరిగిన ఏదేని అపరాధమునకుగాని దానికి సంబంధించిగాని వర్తించవు; మరియు ప్రధాన చట్టములోని నిబంధనలు, ఆ సవరణలు చేయబడకుండిన ఎట్లో అట్లే అపరాధమునకు గాని దానికి సంబంధించిగాని వర్తించును.

పరిచ్ఛేదము 2 యొక్క సవరణ.

3. ప్రధాన చట్టములోని 2వ పరిచ్ఛేదములో-

(ఏ) ఖండము (i ఏ)ను ఖండము (ii ఏ)గా మార్చవలెను మరియు అట్లు (ii ఏ)గా అంకెను మార్చిన ఖండమునకు ముందు ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

1974లో 2.

(i ఏ) "స్మృతి" అనగా క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 అని అర్థము; మరియు

(బీ) ఖండము (ఈ) తరువాత, ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

"(యఫ్) ఈ చట్టములో ఉపయోగించియుండి నిర్వచింపక, స్మృతిలో నిర్వచించిన పదములు మరియు పదబంధములు ఆ స్మృతిలో ఆయా పదములకు ఒసగిన అర్థములనే కలిగియుండును."

పరిచ్ఛేదము 6ఏ యొక్క సవరణ.

4. ప్రధాన చట్టములోని పరిచ్ఛేదము 6ఏలో ఉపపరిచ్ఛేదము (2)కు గల వినాయింపుకు బదులుగా ఈ క్రింది వినాయింపును ఉంచవలెను, అదేదనగా:-

"అయితే కేంద్ర ప్రభుత్వము లేక ఏదేని రాజ్య ప్రభుత్వము ఈ చట్టము క్రింద లేక తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద చిల్లర అమ్మకపు ధరను నియతము చేసినట్టి ఏదేని అట్టి ఆవశ్యక వస్తువు విషయములో, అది న్యాయోచితముగ పంపిణీ అగుటకును చౌక ధరలకు లభ్యమగుటకును దానిని అట్లు నియతము చేసిన ధరకు చౌక ధరల దుకాణముల ద్వారా విక్రయించవలెనని కలెక్టరు ఉత్తరువు చేయవచ్చును."

పరిచ్ఛేదము 6సీ యొక్క సవరణ.

5. ప్రధాన చట్టములోని పరిచ్ఛేదము 6సీలో-

(ఏ) ఉపపరిచ్ఛేదము (1)లో "సంబంధించిన రాజ్యప్రభుత్వము నియమించిన ఎవరేని న్యాయిక ప్రాధికారికి అపీలు చేసుకొనవచ్చును; ఆ న్యాయిక ప్రాధికారి;" అను పదములకు బదులు "సంబంధించిన రాజ్యప్రభుత్వమునకు అపీలు చేసుకొనవచ్చును; ఆ రాజ్యప్రభుత్వము" అను పదములను ఉంచవలెను.

(బీ) ఉపపరిచ్ఛేదము (2)లో "అట్టి న్యాయిక ప్రాధికారి" అను పదములకు బదులుగా "ఆ రాజ్యప్రభుత్వము" అను పదములను ఉంచవలెను.

పరిచ్ఛేదము 6ఇ యొక్క సవరణ.

6. ప్రధాన చట్టములోని పరిచ్ఛేదము 6ఇలో-

(ఏ) "పరిచ్ఛేదము 6సీ క్రింద నియమించిన న్యాయిక ప్రాధికారి" అను పదములు, అంకె మరియు అక్షరమునకు బదులుగా "పరిచ్ఛేదము 6సీ క్రింద సంబంధించిన రాజ్యప్రభుత్వము" అను పదములను, అంకెను మరియు అక్షరమును ఉంచవలెను.

(బీ) "ఏదేని ఇతర న్యాయస్థానము, ట్రిబ్యునలు, లేక ప్రాధికారి" అను పదములకు బదులుగా "ఏదేని న్యాయస్థానమునకు, ట్రిబ్యునలుకు లేక ఇతర ప్రాధికారికి" అను పదములను ఉంచవలెను.

పరిచ్ఛేదము 7 యొక్క సవరణ.

7. ప్రధాన చట్టములోని 7వ పరిచ్ఛేదములో-

(ఏ) ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (ఏ) యొక్క ఉపఖండము (ii)కు గల వినాయింపును వదలివేయవలెను.

(బీ) ఉపపరిచ్ఛేదము (2)కు గల వినాయింపును వదలివేయవలెను;

(సీ) ఉపపరిచ్ఛేదము (2ఏ)కు గల వినాయింపును వదలివేయవలెను.

(డీ) ఉపపరిచ్ఛేదము (2బీ)ని వదలివేయవలెను.

8. ప్రధాన చట్టములోని 8వ పరిచ్ఛేదమునకు ఈ క్రింది వినాయింపు చేర్చవలెను, అదేదనగా:– *పరిచ్ఛేదము 8 యొక్క సవరణ*

"అయితే ఎవరేని వ్యక్తి, 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) యొక్క లేక ఉపఖండము (ivఏ)లేక ఉపఖండము (v)లో పేర్కొనినటువంటి ఏదేని ఆవశ్యక వస్తువులో ఏదేని వర్తకమునుగాని లేక వ్యాపారమునుగాని సాగించు ప్రయోజనము కొరకుగాక, తన స్వంత వాడకమునకు లేక ఎవరేని తన కుటుంబ సభ్యుని వాడకమునకు లేక తనపై ఆధారపడియున్న ఎవరేని వ్యక్తి వాడకమునకు అట్టి ఆవశ్యక వస్తువును పొందు ప్రయోజనముకొరకు ఏదేని ఉత్తరువును ఉల్లంఘించుటకు దుష్ప్రేరణ చేసినయెడల, 7వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికినీ, తీర్పులో పేర్కొను కారణములనుబట్టి జుర్మానా దండనను మాత్రమే విధించవచ్చును".

9. ప్రధాన చట్టములోని పరిచ్ఛేదము 10ఏలో "సంజ్ఞేయమైన" అను పదము తరువాత, "మరియు జామీనుకు అయోగ్యమైనదై" అను పదములను చేర్చవలెను. *పరిచ్ఛేదము 10ఏ యొక్క సవరణ.*

10. ప్రధాన చట్టములోని 12వ పరిచ్ఛేదమును వదలివేయవలెను. *పరిచ్ఛేదము 12ను వదలి వేయుట.*

11. ప్రధాన చట్టములోని పరిచ్ఛేదము 12ఏకు బదులుగా ఈ క్రింది పరిచ్ఛేదములను ఉంచవలెను, అవేవనగా:– *పరిచ్ఛేదము 12ఏకు బదులుగా క్రొత్త పరిచ్ఛేదములను ఉంచుట.*

"12ఏ. (1) ఈ చట్టము క్రింది అపరాధముల విచారణ శీఘ్రముగా జరుగుట కొరకు రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, అందు నిర్దిష్టపరచునట్టి ప్రాంతమునకు లేక ఆ ప్రాంతములకు ఆవశ్యకమగునన్ని ప్రత్యేక న్యాయస్థానములను ఏర్పాటు చేయవచ్చును. *ప్రత్యేక న్యాయస్థానముల ఏర్పాటు*

(2) ప్రత్యేక న్యాయస్థానములో ఒకే న్యాయాధీశుడు ఉండవలెను. రాజ్య ప్రభుత్వము కోరిన మీదట ఉన్నత న్యాయస్థానము ఆ న్యాయాధీశుని నియమించవలెను.

<u>విశదీకరణము</u>:– ఈ ఉపపరిచ్ఛేదములో "నియమించు" అను పదము, స్మృతి లోని 9వ పరిచ్ఛేదమునకుగల విశదీకరణములో దానికి ఒసగిన అర్థమునే కలిగి యుండును.

(3) ఒక వ్యక్తి–

(ఏ) ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశుడుగా నియమింపబడుటకు అర్హుడై యున్ననే తప్ప, లేక

(బీ) ఒక సంవత్సరమునకు తక్కువ కాని కాలావధిపాటు, సెషన్సు న్యాయాధీశుడుగా గాని అదనపు సెషన్సు న్యాయాధీశుడుగా గాని ఉండియున్ననే తప్ప–

ప్రత్యేక న్యాయస్థానపు న్యాయాధీశుడుగా నియమింపబడుటకు అర్హుడు కాడు.

12ఏఏ. (1) స్మృతిలో ఏమి ఉన్నప్పటికినీ–

(ఏ) ఈ చట్టము క్రింది అపరాధములన్నియు ఆ అపరాధము జరిగిన ప్రాంతమునకు ఏర్పాటైన ప్రత్యేక న్యాయస్థానముచే మాత్రమే లేక అట్టి *ప్రత్యేక న్యాయస్థానములు విచారణ జరుపదగు అపరాధములు.*

ప్రాంతమునకు ఒకటి కంటె ఎక్కువ ప్రత్యేక న్యాయస్థానములు ఉన్నయెడల, వాటిలో ఉన్నత న్యాయస్థానము ఈ విషయమున నిర్దిష్టపరమనట్టి న్యాయస్థానముచే మాత్రమే విచారణ జరుపబడియుండును.

(బి) ఈ చట్టము క్రింది అపరాధము చేసినట్లు నిందితుడైన లేక అనుమానింపబడిన వ్యక్తి, స్మృతిలోని 167వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లేక ఉపపరిచ్ఛేదము (2ఏ) క్రింద ఒక మేజిస్ట్రేటు వద్దకు పంపబడినయెడల, అట్టి మేజిస్ట్రేటు తాను ఒక న్యాయిక మేజిస్ట్రేటు అయినయెడల మొత్తము మీద పదిహేను దినములకు మించని కాలావధిపాటు మరియు తాను ఒక కార్యనిర్వాహక మేజిస్ట్రేటు అయినయెడల మొత్తము ఏడు దినములకు మించని కాలావధిపాటు తాను యుక్తమని భావించునట్టి అభిరక్షలో అట్టి వ్యక్తిని నిరోధించుటకు ప్రాధికారము నొసగవచ్చును:

అయితే, అట్టి మేజిస్ట్రేటు

(i) అట్టి వ్యక్తిని తన వద్దకు పైన చెప్పినట్లు పంపినప్పుడు; లేక

(ii) తాను అనుమతించిన నిరోధపు కాలావధి ముగిసిన మీదట లేక ముగియుటకు పూర్వము ఎప్పుడైనను;

అట్టి వ్యక్తిని నిరోధించుట అనవసరమని భావించినయెడల, ఆ కేసు 8వ పరిచ్ఛేదమునకుగల వినాయింపు క్రిందకు వచ్చునని తాను తృప్తిచెందినచో అట్టి వ్యక్తిని జామీనుపై విడుదలచేయుటకు ఉత్తరువు చేయవచ్చును; అతడు అట్లు తృప్తిచెందనిచో, అట్టి వ్యక్తిని అధికారితగల ప్రత్యేక న్యాయస్థానమునకు పంపవలెనని ఉత్తరువు చేయవలెను;

(సి) ఏదేని కేసును విచారణ జరుపుటకు అధికారిత కలిగియున్న మేజిస్ట్రేటు అట్టి కేసులో స్మృతియొక్క 167వ పరిచ్ఛేదము క్రింద తన వద్దకు పంపినట్టి నిందితుని విషయములో ఆ పరిచ్ఛేదము క్రింద వినియోగించదగు అధికారమునే ఈ ఉపపరిచ్ఛేదములోని ఖండము (డి) యొక్క నిబంధనలకులోబడి ప్రత్యేక న్యాయ స్థానము ఖండము (బి) క్రింద తన వద్దకు పంపిన వ్యక్తి విషయములో వినియోగించవచ్చును.

(డి) పైనే చెప్పినట్లు తప్ప, ఈ చట్టము క్రింది అపరాధము చేసినట్లు నిందితుడైన లేక అనుమానింపబడిన ఏ వ్యక్తినిగాని, ఏదేని ప్రత్యేక న్యాయస్థానము కానట్టి లేక ఉన్నత న్యాయస్థానముకానట్టి ఏ న్యాయస్థానముగాని జామీనుపై విడుదల చేయరాదు:

అయితే, ప్రత్యేక న్యాయస్థానము ఎవరేని అట్టి వ్యక్తిని–

(i) జామీనుపై విడుదల చేయుటకైన దరఖాస్తును వ్యతిరేకించుటకు అభియోగపక్షమునకు (ప్రాసిక్యూషనుకు) అవకాశమునిచ్చుట సాధ్యము కాదని ప్రత్యేక న్యాయస్థానము వ్రాసియుంచదగు కారణములనుబట్టి అభిప్రాయపడిననే తప్ప, అట్టి అవకాశమునీయకుండ, మరియు

(ii) అభియోగపక్షము (ప్రాసిక్యూషన్) ఆ దరఖాస్తును వ్యతిరేకించిన యెడల, అతడు సంబంధించిన అపరాధము చేసినాడని విశ్వసించుటకు తగిన ఆధారములు కాన్పించుచున్నవని ప్రత్యేక న్యాయస్థానము తృప్తిచెందినచో,

జామీనుపై విడుదల చేయరాదు:

అంతేకాక, ఎవరేని అట్టి వ్యక్తి పదహారు సంవత్సరములలోపు వయస్సు గలవాడు, లేక మహిళ, లేక రోగగ్రస్తుడు లేక బలహీనుడు అయిననో, లేక వానిని యుంచదగు ఏదేని ప్రత్యేకమైన ఇతర కారణములనుబట్టి అతనిని విడుదల చేయుట న్యాయమని, సముచితమని ప్రత్యేక న్యాయస్థానము అభిప్రాయపడిననో, అట్టి వ్యక్తిని జామీనుపై విడుదల చేయవచ్చునని ప్రత్యేక న్యాయస్థానము ఆదేశించవచ్చును;

(ఈ) ఈ చట్టము క్రింద అపరాధమగు సంగతులను గూర్చిన పోలీసు రిపోర్టును పరిశీలించిన మీదట, లేక సంబంధించిన ప్రభుత్వము ఈ విషయమున ప్రాధికారమొసగినట్టి కేంద్రప్రభుత్వముయొక్క లేక రాజ్యప్రభుత్వముయొక్క అధికారిచే వ్యధితుడైన ఎవరేని వ్యక్తిచే లేక గుర్తింపుపొందిన ఏదేని వినియోగదారుల అసోసియేషనుచే- అట్టి వ్యక్తి ఆ అసోసియేషను సభ్యుడైనను కాకున్నను సరే- ఫిర్యాదు చేయబడిన మీదట ప్రత్యేక న్యాయస్థానము విచారణకొరకు నిందితుని తన వద్దకు పంపకున్నను, ఆ అపరాధమును సంజ్ఞానము చేయవచ్చును;

(యఫ్) ఈ చట్టము క్రింది అపరాధములన్నింటిని సంక్షిప్త పద్ధతిలో విచారణ జరుపవలెను మరియు స్మృతిలోని పరిచ్ఛేదములు 262 నుండి 265 (రెండింటిని కలిపి) వరకు గల పరిచ్ఛేదముల నిబంధనలు వీలైనంతవరకు అట్టి విచారణకు వర్తించును:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్త విచారణలో దోషస్థాపన జరిగిన సందర్భములో ప్రత్యేక న్యాయస్థానము రెండు సంవత్సరములకు మించని కాలావధికి కారావాస దండనోత్తరువు చేయుట శాసనసమ్మతమైయుండును.

(2) ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును విచారణ జరుపునప్పుడు, ప్రత్యేక న్యాయస్థానము అదే విచారణలో ఆ నిందితునిపై స్మృతి క్రింద ఆరోపించబడినట్టి, ఈ చట్టము క్రింద అపరాధముకానట్టి ఏదేని అపరాధమును కూడా విచారణ జరుపవచ్చును:

అయితే, అట్టి ఇతర అపరాధము, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద సంక్షిప్త పద్ధతిలో విచారణ జరుపదగినదైయుండవలెను:

అంతేకాక, అట్టి విచారణలో అట్టి ఇతర అపరాధమునకు ఏదేని దోషస్థాపన జరిగిన సందర్భములో ప్రత్యేక న్యాయస్థానము, అట్టి ఇతర శాసనము క్రింద సంక్షిప్త విచారణలో దోషస్థాపనకొరకు నిబంధించిన కాలావధి కంటె ఎక్కువ కాలావధికి కారావాస దండనోత్తరువుచేయుట శాసనసమ్మతము కాదు.

(3) ఈ చట్టము క్రింది అపరాధమునకు ప్రత్యక్షముగాగాని, పరోక్షముగాగాని సంబంధము లేక ప్రమేయము కలిగియున్నాడని అనుమానింపబడిన ఎవరేని వ్యక్తి సాక్ష్యమును పొందు దృష్టితో ప్రత్యేక న్యాయస్థానము, అట్టి వ్యక్తికి, ఆ అపరాధమునకును దానిని చేయుటలో కర్తగాగాని దుష్ప్రేరకుడుగాగాని సంబంధము ఉన్న ప్రతి ఇతర వ్యక్తికిని సంబంధించిన పరిస్థితులనన్నింటిని అతడు ఎరిగియున్నంతమేరకు సంపూర్ణముగను యథార్థముగను వెల్లడించవలెనను షరతుపై క్షమింపజూపవచ్చును; అట్టి ఏదేని క్షమాదానమును, స్మృతియొక్క 308వ పరిచ్ఛేదము నిమిత్తము ఆ స్మృతియొక్క 307వ పరిచ్ఛేదము క్రింద ఈయజూపినట్లుగా భావించవలెను.

(4) ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు, స్మృతియొక్క 439వ పరిచ్ఛేదము క్రింద జామీనుకు సంబంధించి ఉన్నత న్యాయస్థానమునకుగల ప్రత్యేక అధికారములకు

భంగము కలిగించునదిగ భావించరాదు; ఉన్నత న్యాయస్థానము ఆ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (టి) క్రింది అధికారముతో సహా అట్టి అధికారములను, ఆ పరిచ్ఛేదములో "మేజిస్ట్రేటు"ను గూర్చిన నిర్దేశములో పరిచ్ఛేదము 12ఏ క్రింద ఏర్పాటైన "ప్రత్యేక న్యాయస్థానము"ను గూర్చిన నిర్దేశము కూడ చేరియున్న ఎట్లో అట్లే, వినియోగించవచ్చును.

అపీలు మరియు పునరీక్షణ.

12ఏబీ. ఉన్నత న్యాయస్థానపు అధికారితాపరిధి స్థానిక హద్దులలోనున్న ప్రత్యేక న్యాయస్థానము, ఆ ఉన్నత న్యాయస్థానపు అధికారితాపరిధి స్థానిక హద్దులలో కేసుల విచారణ జరుపుచున్న సెషన్సు న్యాయస్థానము అయియుండిన ఎట్లో అట్లే, ఉన్నత న్యాయస్థానమునకు స్మృతియొక్క అధ్యాయములు 29 మరియు 30ల ద్వారా ఒసగిన అధికారములన్నింటిని అవి వర్తించదగియున్నంతమేరకు, ఉన్నత న్యాయస్థానము వినియోగించవచ్చును.

ప్రత్యేక న్యాయస్థానము సమక్షమునగల చర్యలకు స్మృతి యొక్క వర్తింపు.

12ఏసీ. ఈ చట్టములో వేరు విధముగా నిబంధించియున్ననే తప్ప, (జామీను మరియు బాండ్లను గూర్చిన నిబంధనలతో సహా) స్మృతియొక్క నిబంధనలు, ప్రత్యేక న్యాయస్థానము సమక్షమునగల చర్యలకు వర్తించును, సదరు నిబంధనల నిమిత్తము ప్రత్యేక న్యాయస్థానమును సెషన్సు న్యాయస్థానముగా భావించవలెను; ప్రత్యేక న్యాయస్థానము సమక్షమున అభియోగమును నడుపుచున్న వ్యక్తిని ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా భావించవలెను".